# రాబోయే ది కాంగ్రెస్ ప్రభుత్వమే: క్రిస్టోఫర్ తిలక్, ఎఐసిసి కార్యదర్శి

**క్షేత్ర స్థాయిలో కార్యాచరణ ప్రారంభిస్తున్నాము - క్రిస్టోఫర్ తిలక్**

**కర్ణాటక తరహా ఫలితాలు దేశమంతా రానున్నాయి: క్రిస్టోఫర్ తిలక్**

**రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వం పునరుద్ధరణ ప్రజాస్వామ్య విజయం - పొన్నం ప్రభాకర్**




కరీంనగర్ టౌన్, ఆగస్ట్ 07 ( వాయిస్ టుడే): నగరంలోని ఇందిరా గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐసిసి కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ శ్రీ క్రిస్టోఫర్ తిలక్, కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్, కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ, రాజన్న సిరిసిల్ల డీసీసీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ తదితర నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో సచివాలయం లాంటి కట్టడాలను కూల్చి పునర్నిర్మాణం పేరుతో కల్వకుంట్ల కుటుంబం కోట్ల రూపాయలు దోచుకున్నారు. కెసిఆర్ గత ఎన్నికల హామీల్లో భాగంగా దళిత ముఖ్యమంత్రిని చేస్తానని కేజీ టు పీజీ ఉచిత విద్య అందిస్తానని, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇస్తామని, లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని మోసం చేసి తెలంగాణ సమాజాన్ని మోసం చేసినాడు.కాళేశ్వరం నిర్మాణం పేరుతో కోట్ల రూపాయలు దండుకొని కాళేశ్వరం ప్రాజెక్టును ఏటీఎంలా మార్చుకున్నాడు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలను నెరవేర్చే ప్రభుత్వం ఇందుకు నిదర్శనమే ఇటీవల కర్ణాటకలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ హామీల అమలు ప్రక్రియ ప్రారంభించింది, కర్ణాటకలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్, పేద మహిళలకు 2000 రూపాయలు ఆర్థిక సహాయం, తదితర అంశాలతో కూడిన గ్యారెంటీ కార్డులు అందజేయడం పాటు ప్రక్రియ ప్రారంభించడం జరిగింది. ఇక దేశమంతా కర్ణాటక తరహా కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం ప్రారంభం కానుంది, ఇందు కోసం అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యాచరణ రూపొందించడంలో అధిష్టానం నిమగ్నమై ఉంది, కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా నేడు కరీంనగర్ పట్టణంలో కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని నిర్వహించుకొని కార్యాచరణ రూపొందించడం కార్యక్రమాలు చేపట్టడం తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం పునరుద్ధరించడం పట్ల స్పందిస్తూ కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం లోని ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రాహుల్ గాంధీ లోక్ సభ సభ్యత్వం పునారుద్దరించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇది ప్రజాస్వామ్య విజయంగా భావిస్తూ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా నియంతృత్వంగా పనిచేస్తే ఇలాంటి జవాబు ఇవ్వడం జరుగుతుందని భారతీయ జనతా పార్టీ గమనించాలని కోరుతూ బుల్డోజర్ సంస్కృతికి వ్యతిరేకంగా మణిపూర్ హర్యానా లాంటి రాష్ట్రాల్లో ఆందోళనలను కొనసాగుతున్న దృష్ట్యా ద్వేశాన్ని వీడి ఆప్యాయతతో ప్రేమను పంచాలని రాహుల్ గాంధీ ఇచ్చిన సందేశం తో దేశ ప్రజల ఆశీర్వాదంతో రాహుల్ గాంధీ గారు నేడు పార్లమెంటులో తిరిగి అడుగు పెట్టడం ఈ దేశ ప్రజల విజయం గా భావిస్తూ మేమంతా హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు.అనంతరం కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో కొనసాగిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశంలో క్రిస్టోఫర్ తిలక్ గారు నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది, 7 రోజుల పాటు రోజుకు ఒక అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని, నాయకులు పార్టీ కార్యక్రమాలు, ఇవ్వవలసిన సమాచారం పట్ల పూర్తి నిజాయితీ కనబరచాలని, మనల్ని మనం మోసం చేసుకోవద్దని ఆదేశించారు.ఈ సమావేశంలో పిసిసి కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ దొమ్మాటి సాంబయ్య, అలిగి రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యం, బల్మూరు వెంకట్, కేకే మహేందర్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , మేనేని రోహిత్ రావు, సంగీతం శ్రీనివాస్, చీటీ ఉమేష్ రావు, పడాల రాహుల్, పులి ఆంజనేయులు గౌడ్, పత్తి కృష్ణారెడ్డి, మడుపు మోహన్, కర్ర సత్య ప్రసన్న రెడ్డి, శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, వైద్యుల అంజన్ కుమార్, సమద్ నవాబ్, రహమతుస్సేన్, చర్ల పద్మ, వెన్న రాజమల్లయ్య, మల్యాల సుజిత్ కుమార్, అబ్దుల్ రహమాన్, ఎస్ఏ మోసిన్, నాగుల సత్యనారాయణ గౌడ్, నాగం కుమార్ స్వామి రెడ్డి, మొరంపల్లి రమణారెడ్డి, కుర్ర పోచయ్య, సయ్యద్ అఖిల్, లింగంపల్లి తదితర నాయకులు పాల్గొన్నారు.

## శ్రద్ధాంజలి ఘటించిన అశ్వాపురం మండల ZPTC & మండల అధ్యక్షులు

అశ్వాపురం ఆగస్టు 7 ( వాయిస్ టుడే న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు & ప్రభుత్వ విప్ & పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు అశ్వాపురం మండలం చింతిరియాల గ్రామపంచాయతీ నందు ఎంకటి సీతారామరెడ్డి (మాజీ మావోయిస్టు) తండ్రిగారైన ఏంకటి సత్యనారాయణ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారని విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహంకు వెళ్లి భౌతిక దేహాన్ని సందర్శించి,పూలమాలవేసి,నివాళులర్పించి కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన అశ్వాపూరం మండల సూదిరెడ్డి సులక్షణ,మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ SC సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ కుమార్,జిల్లా రైతు సమన్వయ సభ్యులు ఈదర సత్యనారాయణ,నెల్లిపాక సొసైటీ డైరెక్టర్ కాసరబాధ సందీప్,సూదిరెడ్డి గోపిరెడ్డి,మండల యూత్ అధ్యక్షులు గద్దల రామకృష్ణ,కొండా బాబురావు, పిట్టా శ్రీను, జావీద్,వాళ్లేపోగు రాము,జెన్నీ రాజశేఖర్,రావులపల్లి రాజు,కరకాపల్లి డేవిడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో యువతిపై అసభ్య ప్రవర్తన.

మేడ్చల్ మల్కాజ్గిరి/జవహర్ నగర్ (వాయిస్ టుడే) ఆగస్టు 7. మద్యంమత్తులో ఓ యువకుడు యువతిపై అసభ్యంగా ప్రవర్తించి దాడి చేసి వీరంగం సృష్టించాడు. దుకాణానికి వెళ్లి తిరిగి నడుచుకుంటూ ఇంటికి వెళుతుండగా దుర్మార్గుడు యువతిపై అమానుషంగా ప్రవర్తించి వి వస్త్రను చేసిన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కుషాయిగూడ ఎసిపి వెంకట్ రెడ్డి, డిఐ శ్రీనివాస్, తెలిపిన వివరాల ప్రకారం కార్పొరేషన్ లోని బాలాజీ నగర్ లో పెద్ద మారయ్య భార్య నలుగురు పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నాడు. బండ రాళ్లు కొడుతూ కూలి పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. మారయ్య లి(30) మద్యానికి అలవాటు పడి తరచూ గొడవలు పడుతుండేవాడు. ఆదివారం రాత్రి దుకాణానికి వెళ్లి తిరిగి వస్తుండగా మారయ్య ఆమెపై అసభ్యంగా ప్రవర్తించాడు దీంతో ఆత్మ రక్షణ కోసం యువతి మారయ్యను నెట్టివేసింది. కోపం పెంచుకున్న మారయ్య యువతిపై మరింత కోపం పెంచు కొని దాడి చేసి దుస్తులు లాగేశాడు. పక్కనే ఉన్న మారయ్య తల్లి కూడా కుమారుడిని వారించలేదు. అటుగా వెళుతున్న సదరు మహిళ దాడిని అడ్డుకోపోగా ఆమెను కూడా కొట్టారు. నగ్నంగా రోడ్డుపైన ఏడ్చుకుంటూ ఉన్న యువతి ని స్థానిక మహిళలు కవర్లతో కప్పి జవహర్ నగర్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు చేరుకొని నిందితుడిని అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. సోమవారం నిందితుడు మారయ్యను రిమాండ్ కు పంపామని ఏసీపీ వెంకట్ రెడ్డి, డిఐ శ్రీనివాస్ వివరించారు.

## గృహలక్ష్మి పథకం విషయంలో గంభీరావుపేట మండల ప్రజలు ఎలాంటి భయాందోళన చెందవద్దు

**తహసిల్దార్ లగిశెట్టి భూపతి**

గంభీరావుపేట: గృహలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకునే ప్రజలకు గంభీరావుపేట తహసిల్దార్ లెగిసెట్టి భూపతి విజ్ఞప్తి చేశారు. చివరి తేదీ పదవ తారీకు ఉన్నది కాబట్టి 8,9వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేవారు ఆదాయ ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ భూపతి అన్నారు. చివరి రోజు నాడు రద్దీ ఉండే అవకాశం ఉంటుందని ఒకవేళ ఆదాయ ధ్రువీకరణ పత్రం లేకపోయినా ఫర్వాలేదని తాసిల్దార్ భూపతి అన్నారు. ఒకవేళ ఆదాయ ధ్రువీకరణ పత్రం సమర్పించని వారు మీ దగ్గర ఉన్న ఆధార్ కార్డు మరియు రేషన్ కార్డు గృహలక్ష్మి పథకం ఫామ్ నింపి స్థానిక ఎంపీడీవో ఆఫీసులో సమర్పించాలని ఆయన అన్నారు. ఆదాయ ధ్రువీకరణ పత్రం లేని లబ్ధిదారుల వివరాలు ఎంపీడీవో ఆఫీస్ నుండి సేకరించి లబ్ధిదారుల యొక్క ఆదాయం మండల రెవెన్యూ ఆఫీసు నుండి ఎవరికి ఎంత ఆదాయం ఉందనేది వివరాలు తెలుసుకుని ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని అన్నారు. ప్రజలు భయాందోళన చెందవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

## గృహ లక్ష్మీ దరఖాస్తులకు ఆహ్వానం

నిర్మల్ జిల్లా.ముధోల్ నియోజకవర్గం.ఆగస్ట్.7(వాయిస్ టుడే) ముధోల్ మండలంలోని ఆయా గ్రామాల్లో స్వంత ఇల్లు లేని నిరుపేదలు ఈ నెల 10 వ తేదీ వరకు గృహ లక్ష్మీ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడివో సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ఫారం, రేషన్ కార్డ్ ఆధార్ కార్డ్, కుల ధ్రువీకరణపత్రంలతో మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు అందజేయగలరని తెలిపారు.

## యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా రెడ్డి యాదగిరి

చిగురుమామిడి: తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా కొండాపూర్ గ్రామానికి చెందిన రెడ్డి యాదగిరిని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పడాల రాహుల్ సోమవారం ప్రకటించారు.నూతనంగా అధ్యక్షులుగా నియామకం అయినా రెడ్డి యాదగిరి నియామక పత్రాన్ని అందజేశారు.అనంతరం రెడ్డి యాదగిరి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ కి,జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణకి,హుస్నాబాద్ మాజీ శాసన సభ్యులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డికి,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పడాల రాహుల్ కి,యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ రామ్మూర్తి గోపికి,పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డికి,జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టీమల్ల రవీందర్, అధికార ప్రతినిధి సత్యనారాయణ రెడ్డికి ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు తెలిపారు.

## పిఆర్సీ కమిటీ వేసి మధ్యంతర భృతి ప్రకటించాలి

### ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి!

**యూఎస్పిసి దశల వారి ఆందోళనల గోడపత్రిక (పోస్టర్)ఆవిష్కరణ**



కరీంనగర్ టౌన్, ఆగస్ట్ 07( వాయిస్ టుడే): ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ కఆధ్వర్యంలో ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికి యూఎస్పీసి చేపడుతున్న దశల వారి ఉద్యమ కార్యచరణ గోడపత్రికను కరీంనగర్ పట్టణం లోని ఓల్డ్ హై స్కూల్ ముందు యూఎస్పీసి జిల్లా శాఖ ఆధ్వర్యంలో భాగస్వామ్య సంఘం టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మాడుగుల రాములు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాడుగుల రాములు మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. గత 8 ఏళ్లుగా ఉపాధ్యాయులకు పదోన్నతులు ,6 సంవత్సరాలుగా బదిలీలు నిర్వహించలేదని అన్నారు. పాఠశాలల్లో ఖాళీలు ఉన్నా, పర్యవేక్షణ అధికారుల ఖాళీలు ఉన్నా నియామకాలు,పదోన్నతులు చేపట్టడ లేదని తద్వారావిద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదన్నారు.వెంటనే బదిలీలు -పదోన్నతుల షెడ్యూల్ నిర్వహించుటకు తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భాగస్వామ్య సంఘం డిటిఎఫ్ రాష్ట్ర పూర్వ ఆడిట్ కమిటీ కన్వీనర్ డి .ఏసురెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టడంలో ప్రభుత్వ వైఖరిలో స్పష్టత లేదని ,వెంటనే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలన్నారు . నూతన పిఆర్సీ కమిషన్ వేసి ,మధ్యంతర భృతి ప్రకటించి అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న డిఏలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఉపాధ్యాయులకు సంబంధించిన వివిధ రకాల బిల్లులను ఐఎఫ్ఎమ్ఎస్ లో పెండింగ్లో ఉంచకుండా తక్షణమే క్రెడిట్ చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలను, ప్రాథమిక విద్యారంగాన్ని రక్షించుకోవడానికి, వృత్తిపర సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యమని అందువల్లనే యూఎస్పీసి మూడు దశల పోరాటకార్యక్రమంలో భాగంగా ఈనెల 12వ తేదీన కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగే ర్యాలీ- ధర్నా మరియు సెప్టెంబరు ఒకటి నాడు పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా హైదరాబాద్ లో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు . యూఎస్పీసి ధర్నా మరియు ఉద్యమ కార్యాచరణకు సంబంధించిన గోడపత్రిక (పోస్టర్)ఆవిష్కరణ కార్యక్రమంలో యూఎస్పీసి కరీంనగర్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు ముల్కల కుమార్, పోరెడ్డి దామోదర్ రెడ్డి, యాంసాని ఉమా రాణి, కె.ఎఫ్.జావిద్, ఆర్ చంద్ర శేఖర్, తూముల తిరుపతి , కానిగంటి రాజమౌళి , ఏ.దామోదర్ ,వి.ప్రశాంత్ కుమార్, ఆర్.శంకర్,ఏ.సంపత్ రావు , ఏ.ప్రభాకర్ పాల్గొన్నారు.

## బిసి యోదుల పేరు మీద అవార్డల ప్రధానం

కరీంనగర్ టౌన్, ఆగస్ట్ 07( వాయిస్ టుడే): అగస్టు 7 దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం బిసి యోదులను స్మరించుకుంటూ వారి పేరు మీద అవార్డలను ప్రధానం చేస్తాం అన్నారు.బీసీ కులాల ఆద్వర్యంలో ఆగస్టు 7న బిసిల దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ బిసి కులాల నాయకులు తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ గుంజపడుగు హరిప్రసాద్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు మేకల చంద్రశేఖర్ యాదవ్ ఆద్వర్యంలో కరీంనగర్ లోని ఫిలింభవన్ జరిగిన కార్యక్రమంలో బిసి కులాలలో సేవ చేసిన వారితోపాటు, సమాజ సేవ చేస్తున్న బిసి కులాల నాయకులకు బిసి యోధుల అవార్డును ప్రధానం చేసి సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిసి కులాల నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, మేకల చంద్రశేఖర్ యాదవ్, సుతారి లచ్చన్న లు మాట్లాడుతూ బిసి మహనీయులు ఎందరో సమాజ హితం కోసం అటు స్వతంత్ర ఉద్యమంలో ఇటు తెలంగాణ రైతాంగ పోరాటంలో పాల్గొని అసువులు బాసిననారు. వారందరినీ స్మరించుకుంటూ అగస్టు 7 బిసిల దినోత్సవం పురస్కరించుకుని మహనీయుల పేరు బిసి నాయకులకు అవార్డలను ప్రధానం చేసి సన్మానం చేయడం జరిగింది. ఈ ఉద్యమం కూడ బలోపేతం అయి అగస్టు 7 అనేది బిసిల దినోత్సవంగా సాధించి తిరుతాం రానున్న రోజులలో బిసి కులాలను కలుపుకోని అగస్టు 7 ప్రభుత్వాలే అధికారికంగా నిర్వహించే విధంగా కరీంనగర్ నుంచే బిసి ఉద్యమం మొదలైదని ఇందులో దాదాపు అరవై బిసి కులాల హజరై బిసి ఐక్యత కోసం రానున్న కాలంలో మరింత పెద్దఎత్తున మనం సమావేశాలు జరగాలని ఈ నెల 25 వతేదీ బిసి కులాలకు రిజర్వేషన్ రావడం కోసం విశేషంగా కృషి చేసిన బిందేశ్వరీ ప్రసాద్ మండల్ 105 వ జయంతి కార్యక్రమం కూడ పెద్ద ఎత్తున నిర్వహించాలని మండల్ జయంతికి ప్రతి బిసి కుల సంఘం నాయకులు హాజరై బిసి శక్తిని చాటాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలొ మేరు సంఘం నుండి మాడిశేట్టి స్వామికి అనబేరి ప్రభాకర్ రావు అవార్డు, అదేవిధంగా కురుమ కులం సంఘం నుండి కర్రె పావని కి సావిత్రి బాయి పూలే అవార్డు, ఎల్లఫి నుండి తాటి ప్రభావతి కి చాకలి అయిలమ్మ, పెరుక నుండి గాండ్ల చంద్రశేఖర్ కు పండుగల సాయన్న, కమ్మరి నుండి రధారపు శ్రీనివాస్ కు సర్దార్ సర్వాయి పాపన్న, రజకుల నుండి పూసల సంపత్ కు డాక్టర్ చుక్క సత్తయ్య, గంగపుత్ర నుండి మోసం అంజయ్య కు శ్రీకాంత చారి, యదవ నుండి మంచాల పోచన్న యాదవ్ లను ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి కులాల నాయకులు పెండ్యాల మహేష్, సింగిరాల వెంకటస్వామి, తూల భాస్కర్ రావు, పాల్గొన్నారు.



## మెషిన్ భగీరథ నిర్మించిన నాణ్యతలేని పనులతో ఎక్కడికక్కడ పగులుతున్న పైప్లైన్

**వృధాగా గాలిలోకి ఎగిసిపడుతూ పారుతున్న నీళ్లు నిర్లక్ష్యంతో పట్టించుకోని అధికారులు**

అదిలాబాద్ బ్యూరో: నిర్మల్ జిల్లా కేంద్రంలోని హైవే నెంబర్ 44 రహదారి పక్కన ప్రకాష్ హుండాయ్ కారు షోరూం కు ఎదురుంగా మసీన్ భగీరథ పైప్ లైన్ పగిలి భారీగా ఎగిసిపడుతున్న నీరు తేదీ 6 ఆగస్టు 2023 రోజున మధ్యాహ్నం సమయంలో పైప్ లైన్ పగలడం వలన భారీగా గాలిలోకి ఎగిసిపడుతున్న నీరు వృధాగా ప్రవహిస్తుంది. ఇక్కడున్న పైప్ లైన్ మూడు రోజుల క్రితం క్రాకాయి కొద్దికొద్దిగా నీళ్లు వృధాగా పోవడానికి అధికారులు పట్టించుకోక పోవడం వలన మొత్తానికి పగిలి గాలిలోకి ఎగిసిపడుతుంది ప్రవహిస్తుంది. ఇటువంటి సందర్భాలలో పత్రికల్లో వచ్చిన గాని అధికారులకు సమాచారం ఇచ్చిన గాని అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. పైప్లైన్ పనులలో నాణ్యత లేని పైపు లు ఉపయోగించి నందువలన ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయి.్నులు నిర్మిస్తున్న కాంట్రాక్ట్ మరియు అధికారులు కుమ్మక్కై నాణ్యత లేని పనులు నిర్మించినట్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రజల సొమ్మును అధికారులు దుర్వినియోగం చేసి వృధాగా నీటిపాలు చేస్తున్నారు. అధికారు లు ఈ సందర్భంలో ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా కాపాడాలి మరియు ఈ పనులను వెంటనే స్పందించి మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు.

## ఎంబీబీఎస్ డాక్టరేట్ పట్టా పొందిన సిరికొండ సింధుజ



తార్నాక, ఓయూ క్యాంపస్: ఆగస్టు 07 (వాయిస్ టుడే ప్రతినిధి) మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన సిరికొండ సుజాత,కరుణాకర్ గౌడ్ ల కుమార్తె సిరికొండ సింధుజ, ప్రముఖ మెడికల్ కళాశాల చల్మెడ ఆనంద్ రావు ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో సీటు సంపాదించి, కళాశాలలో తనకంటూ ఒక గుర్తింపు పొంది, ఎంబీబీఎస్ డిగ్రీ డిస్టింక్షన్ లో ఉత్తీర్ణు రాలై,కుటుంబసభ్యులకు, కళాశాలకు మంచి పేరు తెచ్చిందని తల్లిదండ్రులు సంతోషాన్ని వెలిబుచ్చారు. కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చని అందుకు ఉదాహరణ తమ పాపే అన్నారు. చదువులో తమ ప్రతిభ తో ముందుకు వెళ్లిందని తను ఎంతో కష్టపడి చదివి ఎంబిబిఎస్ డాక్టరేట్ సంపాదించడం పట్ల సిందుజ ను తల్లిదండ్రులను అభినందించారు. సిందుజ కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా మాట్లాడుతూ కష్టపడి చదివినందుకు ఫలితం దక్కిందని అన్నారు. సిరికొండ సింధుజ మాట్లాడుతూ నేను ఒక మధ్యతరగతి కుటుంబం అని మా యొక్క అమ్మానాన్న నన్ను చిన్నప్పటి నుంచి క్రమశిక్షణగా పెంచారని అమ్మ నాన్నకు ఎంతో రుణపడి ఉంటానని కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. డాక్టర్ సేవలు తల్లిదండ్రులకు, పేదప్రజల కు అందించడానికి ఎల్లవేళలా సిద్ధమని డాక్టర్ సింధుజ అన్నారు.

## పోస్ట్ ఆఫీస్‌లో జాతీయ జెండాల అమ్మకం



కామారెడ్డి పట్టణం, ఆగస్టు 7 (వాయిస్ టుడే): నిజామాబాద్ పోస్టల్ డివిజన్ సీనియర్ సూపరిడెంట్ యం,అనిల్ కుమార్ ఆదేశాల మేరకు అజాదిక అమృత్ మహోత్సవంలో భాగంగా తపాల శాఖ ఆధ్వర్యంలో ప్రతి పోస్ట్ ఆఫీస్ లో జెండాలను అమ్మనునట్లు కామారెడ్డి పోస్టల్ సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ శ్రావణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ జెండా కావాల్సిన వారు పోస్ట్ ఆఫీస్ కి వెళ్లి లేదా, పోస్టుమాస్టర్ లేదా పోస్ట్ మ్యాన్ కి ,25 రూపాయలు చెల్లించి ఉంటుందన్నారు సైట్ ద్వారా ఈనెల 12 వరకు ఆన్లైన్ బుకింగ్ చేసుకోవచ్చు అన్నారు .ఆన్లైన్ లో బుకింగ్ చేసుకున్న వారికి పోస్ట్మాన్ ద్వారా జెండాను ఇంటికి డెలివరీ చేస్తామని ఆయన తెలిపారు ఏదైనా సంస్థ లేదా విద్యాలయంలో లేదా కార్యాలయాలు కూడా ఎక్కువ మొత్తంలో జెండాల అవసరమున్న కూడా పోస్ట్ ఆఫీస్ లో సంప్రదించవచ్చని ఆయన తెలిపారు, ఈ అవకాశాన్ని ప్రజలు అందరూ ఉపయోగించుకోవాలని కోరారు.

## బదిలీపై వెళ్లిన సీఐని సన్మానించిన దోసపాటి



అశ్వాపురం, ఆగస్టు 7: (వాయిస్ టుడే న్యూస్ ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో గత రెండు సంవ్సరాలుగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తిస్తూ ఇటీవల బదిలీపై హైదరాబాద్ వెళ్లిన సీఐ చెన్నూరి శ్రీనివాసరావు ని సోమవారం దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు, శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వర రావు శాలువాతో ఘనంగా సత్కరించి , జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గత రెండు సంవ్సరాలుగా అనేక సేవలందించి మండల ప్రజల మనన్నలు పొందారని కొనియాడారు. రాబోయే రోజులలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెవీ వాటర్ ప్లాంట్ ఉద్యోగి జీ ఎస్ రావు, నర్సయ్య పాల్గొన్నారు.

## ఘనంగా ఆరోగ్యశ్రీ దినోత్సవం



అశ్వాపురం, ఆగస్టు 7: (వాయిస్ టుడే న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం ఆరోగ్యశ్రీ దినోత్సవము స ం ద ర ్భ ం గా ఎమ్మార్పీఎస్ నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ పినపాక నియోజకవర్గ ఇంచార్జ్ ఇసంపల్లి కృష్ణ మాదిగ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా తెలుగు రాష్ట్రాలలో కులమత రాజకీయాలకు అతీతంగా పేదవారికి ఉచిత ఆరోగ్య సేవలు కార్పొరేట్ హాస్పిటల్ లో అందుతున్నాయని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ జరిపిన గుండె జబ్బు పిల్లల పోరాట ఫలితమే ఆరోగ్యశ్రీ పథకం ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుర్రం ప్రసాద్, కార్యదర్శి మిర్యాల బాలకృష్ణ, మురికిపూడి అశోక్, గద్దల చందు, చంటి, కొమ్ము వెంకన్న తదితరులు పాల్గొన్నారు.